ఓం

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

वासुदेवः सर्वम्
VASUDEVAH SARVAM
వాసుదేవః సర్వమ్

పార్ట్ -1 పార్ట్-2

శ్రీమద్భగవద్గీత: శ్రీమద్భాగవతమ్

ఆంగ్లమున వివరణ - తెలుగు తాత్పర్యము

రచన :

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech.

वासुदेवः सर्वम्
VASUDEVAH SARVAM
వాసుదేవః సర్వమ్

మొదటి ప్రచురణ
నవంబర్ 2008

రచన
అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech.

వెల : అమూల్యం

ప్రతులకు :
ఫ్లాట్ నెం. 5, ప్లాట్ నెం.61, సిద్ధార్థ నగర్,
హైదరాబాద్ - 38. ఫోన్ : 040-23814379

డి.టి.పి. & ప్రింటింగ్ :
కె. మురళీ కృష్ణ
9848515109

ప్రార్థన

కం॥ శ్రీవనిత ప్రాణనాథుడు
ఆవుల గాచే మురారి ఆలమునందున్
కావగ పాండు తనయులను
తావచియించెనట 'గీత' ధర్మము దెలుపన్.

ఆ॥ భాగవతము బూని పఠియించు టొక్కటే
సులభమైన దారి తెలియ హరిని
తపము లేల చేయ తరలి వనాలకున్
చదువుడయ్య! దీని సరళగతిని

ఉ॥
రెప్పవిడంగ కాదుర హరీ యని పిల్చుట చేత కాదురా
చెప్పుట బాధయున్నదని చిత్రముగా అది వీలు కాదురా
గొప్పలు ఏమి చెప్పెదవు కోతి మనస్సును కట్టవైతివే
ఇప్పటికైన బైటపడి ఈశ్వరునమ్ముము ముక్తి నొందుమా.

కం॥ 'సిరి' నైన లెక్కజేయడు
గరుడుని, ఆయుధములైన గైకొనడాయెన్
పరుగిడు వడివడి గావగ
హరిమించే దెవడు? భక్తులార్తిని దీర్పన్

సీ॥ హరిదక్క నొల్లను అన్యుని అనితొల్లి
'బాలప్రహ్లాదుండు' పంతమూనె
హరిప్రేమనే బొంది ఆనాడు తారయ్యె
'ధ్రువుడు' గగనవీధి 'దొర' గ మారె
హరికి దానంబిచ్చి గురుశాపమును బొందె
'బలి' కీర్తికిన్ సాటి గలదె జగతి?
హరికిచ్చి గుప్పెడు అటుకులు తినబెట్టి
అల 'కుచేలుడు' పొందె అమిత సిరులు

తే॥ హరిని శరణొంది 'కరిరాజు' పరమునందె
హరికి 'దాసుడై' విజయుడు అరుల దునిమె
హరిని సేవించ 'మునులకు' దొరికె ముక్తి
హరిని నమ్మితి నా పుణ్య గరిమవలన.

ఉ॥
అన్నిటి మూలకారణము అంత్యము నేనని తెల్పుమర్జునా!
ఎన్ని విధాల గోరినను ఈరణమాగదు చింతవీడుచున్
ఉన్నత క్షాత్రధర్మమును ఒప్పుగ సేయుము కీర్తినందు మా
ఎన్నటికైన తప్పనిది ఈ మరణంబనియంటివో ప్రభూ!

కం॥ హరిమీద మనసు నిలువదు
కరుణన్ తను కనికరించి కాదనకుంటే
పరుగిడక మనసు నిలుచును
హరిపై, అందాక 'బ్రతుకు' అలయున్ సొలయున్

సీ॥ శిలవోలె పడియున్న లలన అహల్యకు
మనుగడనిచ్చిన పాదమెద్ది?
'కాకమ్మ కథజెప్పి' గడుసరి గుహుడెంతొ
ముదమున కడిగిన పాదమెద్ది?

సిరులమ్మ శ్రీదేవి పరమప్రీతిని ఒత్తు
పావనంబైనట్టి పాదమెద్ది?
ఇంద్రాది సురులెల్ల ఎరిగి శ్రేష్ఠంబంచు
పనివడి గొల్చిన పాదమెద్ది?

తే॥ వరుస మునులెల్ల కోరిన పాదమెద్ది?
పావనిని విభీషణు బ్రోచు పాదమెద్ది?
మదిని దనుజులైనను వేడు పాదమెద్ది?
మనకు దిక్కుమ్రొక్కైనట్టి పాదమదియె.

ఉ॥
నేనె సమస్త విశ్వమును నీమముతో నడిపించు వాడనొ
నేనె సమస్త భూతముల నిల్పెదద్రుంచెద ప్రాణమిచ్చెదన్
నేను తలంపు మాత్రమున నిప్పునముంచెద సృష్టినంతయున్
నేనె సమస్తమంచునల నీవు కిరీటిని బ్రోచితో ప్రభూ!

ముందుమాట

అంతయు నీవే, హరి! పుండరీకాక్ష! ...... అన్నాడు అన్నమయ్య. 'ఇందుగలడందులేడని సందేహము వలదు'... అన్నాడు బాలప్రహ్లాదుడు. 'అంతా రామమయం జగమంతా రామమయం'.... అన్నాడు రామదాసు.

ఈవిధంగా చెప్పుకుంటూపోతే ఆ సంఖ్యకు అంతు ఉండదు. "యచ్చాపి సర్వభూతానాం బీజం తత్ అహమ్ అర్జునా!" అనే గీతాచార్యుడి వాక్యానికి పరమార్థం, ఎనిమిదేళ్ళక్రితం శ్రీమద్భగవద్గీత తెలుగు పద్యాల్లో భగవత్కృపతో నేను చేసినప్పుడు నాకు నిజంగా తెలియదు. కారణం నాకు తెలియకుండానే ఈ పద్యాలకి 'రచయితను' నేను, అనే అహంభావం నీడలా నన్నంటి ఉండడమే. కాలప్రవాహంలో ఎనిమిదేళ్ళు కొట్టుకు పోయాక మళ్ళీ ఈనాడు ఈ 'వాసుదేవఃసర్వం చేస్తుంటే

కీ॥శే॥ సుందరరామయ్యగారి జ్ఞాపకాలు నన్ను వివశుణ్ణి చేస్తున్నాయి.
నా చిన్నప్పుడు మా పెదనాన్న వాసుదేవ సోమయాజులు గారు లాంటి పెద్దవాళ్ళు 'మడి' కట్టుకున్నాను 'తాక్కురా' నాయనా! అనేవారు. నేను తాకితే మళ్ళీ స్నానం చేసేవారు. ఒక్కోసారి మళ్ళీ స్నానం చేయలేని పరిస్థితి అయితే సర్వం జగన్నాధం అనుకుని పసుపు నీళ్ళు జల్లుకునేవారు. నన్ను కాసేపు తిట్టేవాళ్ళు. ఆ 'సర్వం జగన్నాధం' అర్థం అప్పుడు అసలు తెలీదు. ఇప్పుడు ఆవగింజంత బోధపడుతున్నది. అదే 'వాసుదేవః సర్వమ్' అన్నీ ఆ శ్రీహరే. "అనుకున్నది జరుగదు, జరిగేది తెలియదు, తెలిసేది నిలువదు, నిలిచేది కలియదు''. అలా కలియకపోయినా, కలవాడు కలిమివాడు ఆ వాసుదేవుడు మాత్రమే. మరి ఆయననెందుకు 'తలవరు?' ఆ పరాత్పరుని 'మాయ' వలన. నేను సర్వసమర్థుణ్ణి అనుకునేవాడు చీకటి గదిలో

ఆవగింజను వెతికి పట్టుకోవచ్చు కానీ వాసుదేవుని తెలుసుకోలేదు. నేను, నాది అనే అహంకారం ఉన్నవానికి, ఆ పరమాత్మ శరణు కోరని వానికి, ఆయన ఎదురుగా వున్నా కనిపించదు, పలుకరించినా వినిపించదు. తాకినా తెలియదు. నీవు నావైపు ఒక్క అడుగు వేస్తే నేను నీవైపు పది అడుగులు వేస్తాను అంటారు ఆ స్వామి. కాని మనమే మొదటి అడుగు వేయాలి. ఆయన మాయవల్ల ఆ అడుగు వేయలేదు మనిషి. ఆ మాయ వదలాలంటే భక్తి కావాలి. ఆ మాయలో ఉన్నంత కాలం "అది కావాలి, ఇది కావాలి" అనే ఆరాటం, "అదిలేదు, ఇదిలేదు" అనే ఏడుపు మనిషిని వదలదు. ఆ పరమాత్మ కృప కలిగిన వారికి మాత్రమే ఆ మాయ కొద్ది కొద్దిగా విడిపోతూ ఏదో ఒక జన్మలో పూర్తిగా విడిపోయి ఆ పరమాత్మ కోసం తన సర్వస్వాన్నీ ధారపోసే స్థితికి తీసుకెళుతుంది. అప్పుడు ఆయన స్వయంగా అక్కున జేర్చుకుని మోక్షం ఇస్తాడు. తన భక్తుడు సాలె పురుగు

అయినా, వేశ్య అయినా, రాక్షసుడయినా ఆయనకు భేదం లేదు. ఎందుకంటే వాటన్నిటిలోనూ అంతరాత్ముడై ఉన్నది ఆ స్వామియేకదా! ఈ విషయం మనందరికీ తెలుసు. కానీ మనం మనకి 'నచ్చని' వారిని ద్వేషిస్తూనే ఉంటాం. నిందిస్తూనే ఉంటాం. అలా చేసినంత కాలమూ మనకి ఏ మోక్షమూ రాదు గాక రాదు. ఉత్తమ జన్మరావచ్చు. అందులో సందేహం లేదు. కాని ఆ పరమాత్మ సన్నిధి మాత్రం రాదు.

వాసుదేవుడే సర్వం అని నూటికి తొంభైతొమ్మిది మందికి తెలుసు, కానీ ఈ జ్ఞానము ఆత్మానుభవముగా మారాలి. అలా మారగానే వాసుదేవుడు సర్వదా మనతోటే వుంటాడు.

ఈ "వాసుదేవః సర్వమ్" పుస్తకంలో రెండు భాగములున్నాయి. ఒక దానికి శ్రీమద్‌భాగవతము (సంస్కృతం), రెండవ దానికి శ్రీమద్ భగవద్గీత ఆధారం.

దేవనాగరి లిపి (స్క్రిప్ట్) తెలిసి తెలుగు లిపి చదవడం రానివారి సౌలభ్యం కోసం శ్లోకాలు దేవనాగరిలోనూ భావం ఇంగ్లీషులోను ఇచ్చాను. అదేశ్లోకం తెలుగు లిపిలో తాత్పర్య సహితంగా ఇచ్చాను. చదువు వచ్చిన ప్రతివారికీ ఇది 'ఉపయోగిస్తుందని' నా ఆశ.

డా॥ బి.వి.ఎస్.ఆర్. మూర్తిగారు, వెంకట స్వామిగారు వంటి నా సన్నిహితుల సహకారం వల్ల ఈ ప్రయత్నం సాధించగలిగాను. ఆంగ్ల తర్జుమాలోగాని తెలుగు తాత్పర్యంలోగాని ఏవన్నా పొరబాట్లుంటే పెద్దలు సహృదయంతో మన్నించగలరు.

డా॥బి.వి.ఎస్.ఆర్.మూర్తిగారి "మేధాబాలిక" (Brain Child) ఈ రచన. శ్లోకాల సెలక్షన్ నుంచి Fine details వరకూ ఆయనదే Main Idea. ఇంగ్లీష్ మరియు తెలుగు తర్జుమాలలోను, ఐడియాను కార్యరూపం కల్పించడంలోను ఏదో నా అనుభవం ఉపయోగించాను.

భగవద్గీత శ్లోకము క్రింద (7–18) అను సంఖ్య ఉంటే ఆశ్లోకం శ్రీమద్ భగవద్గీత 7వ అధ్యాయము నందలి 18వ శ్లోకమని తెలియవలెను. భాగవతము శ్లోకము క్రింద (2–9–32) అను సంఖ్య ఉంటే అది శ్రీమద్ భాగవతంలోని 2వ స్కందములోని, 9వ అధ్యాయంలోని 32వ శ్లోకము అని అర్థము.

www.geetadeeksha.com అనే నా వెబ్‌సైట్‌లో మీకు నా ఇతర రచనలు లభిస్తాయి. అయ్యప్ప చరిత్రనుంచి జ్ఞానదేవుని అభంగాలు దాకా చదివి ఆనందించండి.

ఉపోద్ఘాతము

వాసుదేవుడంటే వసుదేవుని కొడుకు అని సామాన్యంగా అర్థం చెపుతారు. కాని వాసుదేవ శబ్దము పరమాత్మ అర్థము కలది.

శ్లో॥ "వాసనాద్వాసుదేవస్యవాసితం తే జగత్రయమ్।
సర్వ భూత నివా వాసుదేవ నమోస్తుతే॥

మూడు లోకములు (జగత్రయమ్) తన నివాసస్థానము చేసుకొన్న పరమాత్మ వాసుదేవుడు. ఇతడు సర్వభూతములలోను (జీవులలోను) చైతన్య రూపములో నివసించి ఉన్నవాడు. ఆ వాసుదేవునకు (పరమాత్మకు) నమస్కారమని యీ శ్లోకార్థము.

ఇట్టి పరమాత్మను అనుభవ పూర్వకముగా అన్నిటిలోను దర్శించి, పూజించే జ్ఞానులు, భక్తులు, మహాత్ములు లోకములో చాలా అరుదుగా ఉంటారు.

శ్లో॥ బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే
వాసుదేవః సర్వమితి సమహాత్మా సుదుర్లభః॥

ఇట్టి మహాత్ములు జీవన్ముక్తులని చెప్పబడతారు. ముముక్షువులు యీ స్థితిని కోరుకుంటారు. శ్రీమద్భగవద్గీతలోను, శ్రీమద్భాగవతములోను – భగవానుడు చైతన్య రూపము అన్నిటిలోను నిండి ఉన్నాడని, – "వాసుదేవః సర్వం" అని ప్రతిపాదించే వాక్యములు ఎన్నోచోట్ల చెప్పబడ్డాయి. శాస్త్రజ్ఞానము కలవారందరికి యీ వాక్యములు అర్థవంతముగా బోధపడతాయి, కాని వారందరికి అనుభవ పూర్వకముగా తెలియబడవు. భగవానుని అన్నిటిలో దర్శించి పూజించుట కష్టతరమని కూడా అభ్యాసకులకు తెలియవచ్చును. ఇట్టి కష్టతరమైన స్థితి చేరినవారు, సుదుర్లభులని భగవానుడే పేర్కొన్నాడు.

"వాసుదేవః సర్వం" అనే జ్ఞానము కలిగే దిశలో సాధన చేయగా ముముక్షువులకు జ్ఞానోదయమై, ఆ తరువాత భగవానుని కృపకలుగగా, వారికి యీ కష్టతరమైన స్థితిని చేరుట సాధ్యమవుతుంది.

ప్రాథమిక స్థితి (శాస్త్రజ్ఞాన సంపాదన) నుండి

చరమ స్థితి (సుదుర్లభులైన మహాత్ముల స్థితి)చేరే వరకు, భక్తులకు "వాసుదేవః సర్వం" అని ప్రతిపాదించిన వాక్యముల జ్ఞానము అత్యవసరము. ఇంత ప్రాముఖ్యత గల శ్లోకములు యీ సంకలనములో కలవు.

బ్రహ్మశ్రీ అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు గారు సరళమైన భాషలో, వచన పద్య రూపములో ఎన్నో సాదనోపయోగమైన రచనలు చేసారు. గీత, భాగవతములలోగల కొన్ని శ్లోకములకు సరళమైన తెలుగు ఇంగ్లీషుభాషలలో భావార్థములు వ్రాసి యీ "వాసుదేవః సర్వం'' అన్న యీ చిన్న సంకలన గ్రంధము ప్రచురిస్తున్నారు. ఈ గ్రంధము సాధకులకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను. వారికి ఆయురారోగ్యములతో పాటు, యీ గ్రంధము చివర శ్లోకములలో చెప్పబడిన ఫలముకూడా ప్రసాదించమని భగవానుని ప్రార్థిస్తున్నాను. స్వస్థి.



श्लो ॥

वसुदेव सुतं देवं कंस चाणूर मर्दनं
देवकी परमानंदं कृष्णं वंदे जगद् गुरुं

Sloka :

Vasudeva sutam, devam, kamsa
chanoora mardanam
Devaki paramaanandam, krishnam
vande, jagadgurum.

Oh! Krishna! the son of "Vasudeva", Oh! Lord! who destroyed "Kamsa" and wrestler "Chanoora", Oh! the child who gives immense happiness to "Devaki" Oh! the "Jagadguru" I bow unto thee.

అంకితము

ఉ॥ పర్వతరాజపుత్రి తను పాయక గొల్చు
పదంబు, నిచ్చలున్
ఉర్విని ప్రీతిచే పనిచిబ్రోచు పదంబది,
భక్తకోటికిన్
'సర్వమువాసుదేవు'డను జ్ఞానము నిచ్చు
పదంబు, బట్టెదన్
సర్వునికాజగత్పతికి సాగిలి, అంకితమిచ్చి
మ్రొక్కెదన్

DEDICATION

The feet that are worshipped by Goddess Parvati, The feet that come to the rescue of mother earth, The feet that give the divine knowledge that "Vasudeva" is everything, such feet I will hold and dedicate this to that Almighty and Lord of Universe.

కృతజ్ఞతా సుమాంజలి

తే॥ తొలుత సుందర రామయ్య తెలిపె గీత
పద్యమున జెప్పి పరమాత్మ వరము గంటి
రామచంద్రమూరితి స్నేహధామమందు
భాగవతునిగ మారితి భాగ్యమిదియె.

ఆ॥ ఆంగ్లభాషపటిమ అంతంత మాత్రమే
అయిన నాకు సాయమైన వారు
'మిత్రవర్యు'లైన వేంకట స్వామికి
వేలవందనములు సలుపు చుంటి.

My "English Prodigy" is negligible. Because of his help only I did this Job satisfactorily. For such a good friend Sri Venkata Swamy I am bowing thousand times.

కం॥ బీవీయస్సార్ మూర్తిని
నా వశమా పొగడ, అతడు నాతోడవుటన్
ఈ వాసుదేవు స్తోత్రము
నీవిధినే జెప్పుచుంటినిదె సుకృతమై.

Dr. BVSR Murthy is the inspiration for this work. Is it possible for me to praise him! Because of the fact he worked so hard this "Vaasudevah Sarvam" is completed. It is my great luck.

VASUDEVAH SARVAM
PART I
BHAGAVADGITA

१. श्लो ll

ब्रह्मार्पणं ब्रह्म हविर्ब्रह्माग्नौ ब्रह्मणा हुतम् ।
ब्रह्मैव तेन गन्तव्यं ब्रह्मकर्मसमाधिना ।

(4 - 24)

Oh! Arjuna! In a sacrifice to seek "Brahma" a great "Agnikarma" is done. The ladle with which "oblation" is poured into the "Fire" as well as "Fire" are Brahma" The oblation is also "Brahma". That "Sacrifice" is also "Brahma". Finally "Brahma" is the "Goal" aimed at, such "Sacrifice".

వాసుదేవః సర్వమ్
శ్రీమద్భగవద్గీత:

1. శ్లో॥

బ్రహ్మార్పణం బ్రహ్మహవిః
బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్॥
బ్రహ్మైవ తేన గన్తవ్యం
బ్రహ్మకర్మ సమాధినా ॥ (4-24)

తా॥ యజ్ఞ కార్యములలో ఉపయోగించబడు స్రువాది సాధనములు బ్రహ్మము అని తెలియవలెను. హోమము జరుపబడిన ద్రవ్యములు కూడ బ్రహ్మమే అగును. అగ్నికూడ బ్రహ్మమే. హవన క్రియ కూడ బ్రహ్మమే. ఈ బ్రహ్మకర్మ యందు స్థితుడైయుండు యోగీశ్వరుని ద్వారా పొందదగిన యజ్ఞఫలము కూడ బ్రహ్మమే.

२. श्लो ll

यो मां पश्यति सर्वत्र सर्वं च मयि पश्यति ।
तस्याहं न प्रणश्यामि स च मे न प्रणश्यति ।

(6-30)

Arjuna! He who finds "ME" as Universal self in all beings and all beings existing within "Me" is neither lost to "Me" , nor I am lost to him. He belongs to "ME" and I belong to him.

2. శ్లో॥

యో మాం పశ్యతి సర్వత్ర
సర్వం చ మయి పశ్యతి।
తస్యాహం న ప్రణశ్యామి
స చ మే న ప్రణశ్యతి ॥ (6-30)

తా॥ ఓ అర్జునా! ఎవరైతే నన్ను సర్వమునందును, సర్వమునూ నాయందును దర్శించగలడో అట్టి ధన్యుడైన భక్తునికి నేను ఎన్నటికీ లేకుండా పోను, అతడునూ నాకు లేకుండా పోడు (వాడు నావాడు, నేను వానివాడిని అని భావము).

३. श्लो॥

मत्तः परतरं नान्यत्किञ्चिदस्ति धनंजय।
मयि सर्वमिदं प्रोतं सूत्रे मणिगणा इव।

(7-7)

Oh! Arjuna! other than "Me", there is nothing existing in this entire universe. Like a thread passing through Gem-stones in an ornament, every thing in this entire "Universe" is "threaded" on "Me".

3. శ్లో॥

మత్తః పరతరం నాన్యత్
కించిదస్తి ధనంజయ ।
మయి సర్వమిదం ప్రోతం
సూత్రే మణిగణా ఇవ ॥

(7–7)

తా॥ ఓ ధనంజయా! నేనుగాక అన్యమైన దేదియునూ ఈ విశ్వమందెచ్చటనూలేదు. మణిహారమునందు మణులను సంధించు దారమువలె ఈ విశ్వమునకు నేను ఆధారమై, కనుపించకనే విశ్వమునంతనూ సంధించి యున్నాడను.

४. श्लो॥

रसोऽहमप्सु कौन्तेय प्रभास्मि शशिसूर्ययोः।
प्रणवः सर्ववेदेषु शब्दः खे पौरुषं नृषु।

(7-8)

Oh! Arjuna! In water, I am in the form of"flavour". I am the bright "Radience" of both the "Moon" and the "Sun". "OM", the sacred syllable in all the "Vedas" is also "Myself". The sound in "Akasa" and "Virility" in all the men is nothing but "Me".

4. శ్లో॥

రసో2హమప్సు కౌంతేయ
ప్రభా2స్మి శశిసూర్యయోః।
ప్రణవస్సర్వవేదేషు
శబ్దః ఖే పౌరుషం నృషు ॥

(7–8)

తా॥ కుంతీసుతుడవైన ఓ అర్జునా! నీటియందలి రసతన్మాత్రను (తృప్తినిచ్చురుచి) నేనే. నింగినున్న సూర్యచంద్రులకాంతిని నేనే. వేదములన్నిటి యందున "ఓంకారము"ను నేనే. ఆకాశము నందున్న శబ్దమును నేనే. పురుషులయందున్న పౌరుషమును (పుంసత్వమును) నేనే.

५. श्लो॥

पुण्यो गन्धः पृथिव्यां च तेजश्चास्मि विभावसौ ।
जीवनं सर्वभूतेषु तपश्चास्मि तपस्विषु ।

(7-9)

Oh! Arjuna! I am the pure "odour" in "Earth". I am the brightness in "Fire". I am the "Life" of all beings. I am the "Austerity" in all the "Acetics" who are called "Tapaswins".

5. శ్లో॥

పుణ్యో గంధః పృథివ్యాం చ
తేజశ్చాస్మి విభావసౌ ।
జీవనం సర్వభూతేషు
తపశ్చాస్మి తపస్విషు ॥

(7–9)

తా॥ ఓ అర్జునా! భూమియందున్న పవిత్రమైన వాసన నేనే. అగ్నియందున్న తేజస్సును కూడా నేనే. సర్వప్రాణులలోని చైతన్యమునిచ్చు జీవశక్తిని నేనే. తపోధనుల యొక్క తపశ్శక్తిని నేనే సుమా!

६. श्लो॥

बीजं मां सर्वभूतानां विद्धि पार्थ सनातनम् ।
बुद्धिर्बुद्धिमतामस्मि तेजस्तेजस्विनामहम् ।

(7-10)

Oh! Arjuna! know ME as the eternal "seed" of all beings existing in the Universe. I am "Intelligence" of the Intelligent. I am the "Glory" of glorious people.

6. శ్లో॥

బీజం మాం సర్వభూతానాం
విద్ధి పార్థ సనాతనమ్।
బుద్ధి ర్బుద్ధిమతా మస్మి
తేజస్తేజస్వినామహమ్ ॥

(7–10)

తా॥ ఓ పార్థా! నన్ను సమస్త భూతములకు సనాతనమూ శాశ్వతమూ అయిన బీజముగా నెరుంగుము. ప్రజ్ఞావంతులలోని ప్రజ్ఞను నేనే సుమా! అదే విధముగా తేజోవంతులయందున్న తేజస్సును నేనే.

७. श्लो ॥

बलं बलवतां चाहं कामरागविवर्जितम् ।
धर्माविरुद्धो भूतेषु कामोऽस्मि भरतर्षभ ।।

(7-11)

Oh! The best of Bharata race! I am "passion free might" of the mighty; and in all living beings I am in the form of sexual desire that does not conflict with "virtue" or "vedic scriptures".

7. శ్లో॥

బలం బలవతాం చాహం
కామరాగవివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు
కామో2స్మి భరతర్షభ ॥

(7-11)

తా॥ ఓ భరతశ్రేష్ఠా, అర్జునా! బలవంతులందరి యందున్న రాగ, కామ భావనలేని బలమును నేనే. సర్వప్రాణులయందు గల ధర్మ బద్ధమైన కామము కూడా నేనే అయి ఉన్నాను.

८. श्लो ॥

ये चैव सात्त्विका भावा राजसास्तामसाश्च ये ।
मत्त एवेति तान्विद्धि न त्वहं तेषु ते मयि ।

(7-12)

There are three qualities common to all people. They are "sattvika" the quality of "Goodness", "Rajas" the quality of "Action" and finally "Tamas" the quality of "sleepy" which is "Inaction".Arjuna! know that all those qualities evolve from ME. But actually neither I exist in them nor do they exist in 'ME'.

8. శ్లో॥

యే చైవ సాత్త్వికా భావా
రాజసాస్తామసాశ్చ యే ।
మత్త ఏవేతి తాన్ విద్ధి
న త్వహం తేషు తే మయి ॥

(7-12)

తా॥ ఓ అర్జునా త్రిగుణాత్మకమైన సాత్త్విక, రాజస మరియు తామస భావములన్నియు నావల్లనే జీవులకు కలుగుచున్నవని గ్రహించుము. కాని, యదార్థముగా ఆ భావనలు నాయందు మాత్రము లేవు. నేనునూ వాటియందు లేను. నేను త్రిగుణాతీతుడనని తెలుసుకొనుము.

९. श्लो॥

मया ततमिदं सर्वं जगदव्यक्तमूर्तिना ।
मत्स्थानि सर्वभूतानि न चाहं तेष्ववस्थितः । ४ ।

(9-4)

Oh! Arjuna! whole of this universe is permeated by My divinity without any manifistation. All beings dwelve in Me on My design but in reality I am not present in them.

9. శ్లో॥

మయా తతమిదం సర్వం
జగదవ్యక్తమూర్తినా ।
మత్‌స్థాని సర్వభూతాని
న చాహం తేష్వవస్థితః ॥

(9–4)

తా॥ ఓ అర్జునా! నిరాకార పరబ్రహ్మానైన నాచేతనే ఈ జగత్తంతయునూ పరిపూర్ణమై నిండి యున్నది. అందు ప్రాణులన్నియునూ నా సంకల్పముచేత అదే ఆధారముగా నాయందే అంతర్గతమై యున్నవి. కాని వాస్తవముగా నేను వాటియందు మాత్రము ఇమిడిలేను.

१०. श्लो॥

अहं क्रतुरहं यज्ञः स्वधाहमहमौषधम् ।
मन्त्रोऽहमहमेवाज्यमहमग्निरहं हुतम् ।१६।

(9-16)

Oh! Arjuna! I am "Vedic Ritual"(Kratu). I am the sacrifice (Yajna) also. I am the offering made to the departed souls. I am the food grains and Herbal Medication. I am the "Sacred Mantra". I am the Ghee used for "Agnikarya" and also sacred "Agni" itself. Verily I am the "Act of offering into the Fire as well.

10. శ్లో॥

అహం క్రతురహం యజ్ఞః
స్వధాహమహమౌషధమ్।
మంత్రో2హమహమేవాజ్యమ్
అహమగ్నిరహం హుతమ్॥

(9–16)

తా॥ ఓ అర్జునా! నేనే క్రతువును, నేనే యజ్ఞమును, 'స్వధా'ను నేనే. మంత్రమూ, ఘృతమూకూడా నేనే. నేనే అగ్నిని. హోమక్రియకూడా నేనే సుమా.

१९. श्लो ॥

पिताहमस्य जगतो माता धाता पितामहः ।
वेद्यं पवित्रमोंकार ऋक्साम यजुरेव च ।

(9-17)

Oh! Arjuna! I am the commander and supreme Ruler of this universe. I am the Father, Mother and also the Grand Father of it. I am "Om" the sacred symbol and also the three Vedas namely "Ruk", "Yajus" and "Sama".

11. శ్లో॥

పితాహమస్య జగతో
మాతా ధాతా పితామహః ।
వేద్యం పవిత్రమోంకార
ఋక్సామ యజురేవ చ ॥

(9–17)

తా॥ ఈ సమస్త జగత్తును ధరించువాడగు ధాతను నేనే. సర్వులకు కర్మఫలమొసంగునదియును నేనే. అట్లే ఈ జగత్పితయునూ, మాతయునూ, పితామహుడను కూడ నేనే. తెలిసి కొనవలసి వాడనూ నేనే. పవిత్రమైన ఓంకారమును కూడ నేనే. ఋక్, సామ, యజుర్వేదములు కూడ నేనే.

१२. श्लो ॥

गतिर्भर्ता प्रभुः साक्षी निवासः शरणं सुहृत् ।
प्रभवः प्रलयः स्थानं निधानं बीजमव्ययम् ।

(9-18)

Oh! Arjuna! I am the ultimate goal, and Lord of every being. Also I am the "witness", "Abode", "Refuge" and "Well-wisher" of every one, without any selfish motive. I am the origin and end of everything. I am the resting place, store-house of all beings. I am the imperishable -seed to which they return at the time of Universal destruction.

12. శ్లో॥

గతిర్భర్తా ప్రభుస్సాక్షీ
నివాసః శరణం సుహృత్
ప్రభవః ప్రలయః స్థానం
నిధానం బీజమవ్యయమ్ ॥

(9–18)

తా॥ ఓ అర్జునా! పరమగతియైన పరంధామము నేనే. జగత్తుకు భర్తయునూ, పోషకుడను నేనే. అందరికీ స్వామినీ, శుభాశుభప్రదాతను నేనే. సర్వులకు నివాస స్థానము, శరణము పొందదగినవాడను, సాక్షిని నేనే. ప్రత్యుపకారమాశించని హిత ప్రదాతను నేనే. అందరి వ్యుత్పత్తి. ప్రళయములకు హేతువును నేనే. వారి స్థితికి ఆధారము, నిధానము మరియు శాశ్వత కారణము కూడ నేనే.

१३. श्लो ॥

तपाम्यहमहं वर्षं निगृह्णाम्युत्सृजामि च ।
अमृतं चैव मृत्युश्च सदसच्चाहमर्जुन ।१९।

(9-19)

Oh! Arjuna! Like "Sun" I radiate heat. I hold back water taken from the sea and give it back as rain, whenever I want. I am the "Immortality" as well as "Death". I am "Being" as well as "Non-being" also.

13. శ్లో॥

తపామ్యహమహం వర్షం
నిగృహ్ణామ్యుత్సృజామి చ ।
అమృతం చైవ మృత్యుశ్చ
సదసచ్చాహమర్జున ॥

తా॥ ఓ అర్జునా! సూర్యుని రూపమున నేనే తపియింప జేయు వాడను. సముద్రమునుండి నీటిని గ్రహించి వర్ష రూపమున మరల భూమిపై వదలుచున్నాను. అమృతమును, మృత్యువును కూడా నేనే. సత్తు (శాశ్వతమైన ఆత్మ) నూ, అసత్తును (నశ్వరమైన వస్తుజాలము) కూడ నేనే.

१४, १५. श्लो ॥

बुद्धिर्ज्ञानमसंमोहः क्षमा सत्यं दमः शमः ।
सुखं दुःखं भवोऽभावो भयं चाभयमेव च ।
अहिंसा समता तुष्टिस्तपो दानं यशोऽयशः ।
भवन्ति भावा भूतानां मत्त एव पृथग्विधाः ।

(10-4+5)

Oh! Arjuna! There are so many divergent qualities in all beings like Reasoning, Correct Knowledge, Doughtless Understanding, Forbearance, Veracity, Control over Mind and Senses, Happiness and Sorrow, Evolution and Dissolution, Fear and Fearlessness, Non-violence, Equanimity, contentment, Austerity, Charity, Fame and Oblosquy. They do evolve from "Me" only.

14. శ్లో॥ బుద్ధిర్జ్ఞానమసమ్మోహః
క్షమా సత్యం దమః శమః ।
సుఖం దుఃఖం భవో2భావో
భయం చాభయమేవ చ ॥ **(10-4)**

15. శ్లో॥ అహింసా సమతా తుష్టి
స్తపో దానం యశో2యశః।
భవంతి భావా భూతానాం
మత్త ఏవ పృథగ్విధాః। **(10-5)**

తా॥ ఓ అర్జునా! నిశ్చయాత్మక శక్తి, యదార్ధ జ్ఞానము, మోహరాహిత్యము, క్షమ, సత్యము, దమము (ఇంద్రియ నిగ్రహము), శమము (మనో నిగ్రహము), సుఖదుఃఖములు, ఉత్పత్తి, ప్రళయము, భయము, అభయము, అహింస, సమత, సంతోషము, తపస్సు, దానము, కీర్తి, అపకీర్తి, అను గుణములన్నియునూ ప్రాణులకు చెందిన వివిధ భావములు. ఇవియన్నియునూ వాటికి నావలన మాత్రమే కలుగుచున్నవి.

१६. श्लो ॥

अहमात्मा गुडाकेश सर्वभूताशयस्थितः ।
अहमादिश्च मध्यं च भूतानामन्त एव च ।

(10-20)

Arjuna! I am the universal seed (Atma), in the hearts of all beings. Therefore I only am the "Beginning", the "Middle" and also the End of all beings.

16. శ్లో॥

అహమాత్మా గుడాకేశ
సర్వభూతాశయస్థితః।
అహమాదిశ్చ మధ్యం చ
భూతానామన్త ఏవ చ॥

(10-20)

తా॥ ఓ అర్జునా! సమస్త ప్రాణుల హృదయములలో నున్న ఆత్మ స్వరూపుడను నేనే. సర్వ భూతముల (ప్రాణుల) ఆదియు, మధ్య స్థితియు మరియు అంత్యమును కూడా నేనే. అనగా సర్వజీవుల సృష్టి, స్థితి, లయ కారకుడను నేనే అని గ్రహించుము.

१७. श्लो ॥

आदित्यानामहं विष्णुर्ज्योतिषां रविरंशुमान् ।
मरीचिर्मरुतामस्मि नक्षत्राणामहं शशी ।

(10-21)

Arjuna! Among the twelve sons of Aditi I am Vishnu; and the brightest sun among all luminaries. Among "Maruths" (Winds numbering forty nine) I am known as "Mareechi". Among the Stars I am Lord of them known as "Moon".

17. శ్లో॥

ఆదిత్యానామహం విష్ణు
ర్జ్యోతిషాం రవిరంశుమాన్।
మరీచిర్మరుతామస్మి
నక్షత్రాణామహం శశీ॥

(10-21)

తా॥ అర్జునా! అదితి బిడ్డలైన ద్వాదశాదిత్యులలో నేను విష్ణువును. జ్యోతి స్వరూపులలో నేను సూర్యుడను. నలుబది తొమ్మిది పవనములలో నేను మరీచిని. నక్షత్రములయందు నేను వాటి అధిపతియైన చంద్రుడను.

१८. श्लो ॥

वेदानां सामवेदोऽस्मि देवानामस्मि वासवः ।
इन्द्रियाणां मनश्चास्मि भूतानामस्मि चेतना ।

(10-22)

Arjuna! Among Vedas, I am "Sama Veda". Among the GODs I am famous as "Indra". Among the organs of perception (sense) I am known as "Mind". I am the "Chetana" (life energy) in all beings.

18. శ్లో॥

వేదానాం సామవేదో2స్మి
దేవానామస్మి వాసవ ః ।
ఇంద్రియాణాం మనశ్చాస్మి
భూతానామస్మి చేతనా॥

(10-22)

తా॥ ఓ అర్జునా! నేను వేదములలో సామ వేదమును, దేవతలలో వారి అధిపతియైన ఇంద్రుడను. ఇంద్రియములలో నేను మనస్సును. ప్రాణులన్నిటియందునూ చైతన్యమును నేనే.

१९. श्लो ॥

रुद्राणां शंकरश्चास्मि वित्तेशो यक्षरक्षसाम् ।
वसूनां पावकश्चास्मि मेरुः शिखरिणामहम् ।

(10-23)

Oh Arjuna! Among the eleven "Rudras" (Gods of Destruction) I am known as "Sankara". Among the "Yakshas" and "Rakshasas" I am Kubera, the Lord of wealth; among the eight Vasus, I am "Agni" the God of fire and the famous "Meru" among mountains.

19. శ్లో॥

రుద్రాణాం శంకరశ్చాస్మి
విత్తేశో యక్షరక్షసామ్।
వసూనాం పావకశ్చాస్మి
మేరుః శ్శిఖరిణామహమ్॥

(10-23)

తా॥ ఓ అర్జునా! ఏకాదశ రుద్రులలో నేను శంకరుడను. యక్షరాక్షసులలో వారి అధిపతియైన కుబేరుడను నేను అని గ్రహించుము. అష్టవసువులలో నేను అగ్నిని. పర్వతములలో నేను మేరు పర్వతమని పిలువబడుచున్నాను.

२०. श्लो॥

पुरोधसां च मुख्यं मां विद्धि पार्थ बृहस्पतिम् ।
सेनानीनामहं स्कन्दः सरसामस्मि सागरः ।

(10-24)

Oh Arjuna! I am known as "Brihaspati" among all the chief priests. Among warrior chiefs I am none other than "Skanda", the Generalessimo of the Gods. Among the reservoirs I am known as ocean.

20. శ్లో॥

పురోధసాం చ ముఖ్యం మాం
విద్ధి పార్థ బృహస్పతిమ్ ।
సేనానీనామహం స్కందః
సరసామస్మి సాగరః ॥

(10-24)

తా॥ ఓ పార్థా! పురోహితులలో ముఖ్యుడైన బృహస్పతిని నేనే. సేనాధిపతులలో సర్వశ్రేష్ఠుడయిన కుమారస్వామిని నేనే. జలాశయములలో నన్ను సాగరముగా నెరుంగుము.

२१. श्लो॥

महर्षीणां भृगुरहं गिरामस्म्येकमक्षरम् ।
यज्ञानां जपयज्ञोऽस्मि स्थावराणां हिमालयः ।

(10-25)

Oh Arjuna! I am known as "Bhrugu" among the great sears and in words I am the sacred syllable "OM" (Aum). Among holy sacrifices I am known as "Japa Yajna". I am the great Himalayas among sacred mountains that are immovable.

21. శ్లో॥

మహర్షీణాం భృగురహం
గిరామస్మ్యేకమక్షరమ్ ।
యజ్ఞానాం జపయజ్ఞో2స్మి
స్థావరాణాం హిమాలయః॥

(10-25)

తా॥ ఓ అర్జునా! మహర్షులలో నేను భృగు మహర్షిని. శబ్దములలో ఏకాక్షరమును (అనగా ఓంకారమును). యజ్ఞములలో నేను "జపయజ్ఞమును'. నేను స్థావరములయందు హిమాలయముగా ప్రసిద్ధుడను.

२२. श्लो II

अश्वत्थः सर्ववृक्षाणां देवर्षीणां च नारदः ।
गन्धर्वाणां चित्ररथः सिद्धानां कपिलो मुनिः ।

(10-26)

Arjuna! Among trees I am the "Aswatha" (Fig tree). I am "Narada" among the celestial sages. Among the Gandharvas, I am "Chitraradha" and among Siddhas I am the sage "Kapila".

61

22. శ్లో॥

అశ్వత్థః సర్వవృక్షాణాం
దేవర్షీణాం చ నారదః
గంధర్వాణాం చిత్రరథః
సిద్ధానాం కపిలో మునిః ॥

(10-26)

తా॥ ఓ అర్జునా! వృక్షములన్నింటిలోనేను అశ్వత్థ (రావిచెట్టు) వృక్షమును. దేవఋషులయందు నారదుడను నేనే. గంధర్వులలో చిత్రరథుడను. సిద్ధులలో నేను కపిలుడని ప్రసిద్ధి జెందియున్నాను.

62

२७. श्लो II

उच्चैःश्रवसमश्वानां विद्धि माममृतोद्भवम् ।
ऐरावतं गजेन्द्राणां नराणां च नराधिपम् ।

(10-27)

Oh Arjuna! know the fact that among the great products emerged from the churning of ocean by "Devas" and "Asuras". Among them, I am Uchchaisravasu the great horse, a co-product of Necter (Amruta). Among elephants I am mighty "Iravata", the white elephant of Indra. Among men I am the king.

63

23. శ్లో॥

ఉచ్చైఃశ్రవసమశ్వానాం
విద్ధి మామమృతోద్భవమ్ ।
ఐరావతం గజేంద్రాణాం
నరాణాం చ నరాధిపమ్ ॥

(10-27)

తా॥ ఓ అర్జునా! పాలసముద్రమును దేవ దానవులు చిలికినపుడు కొన్ని దివ్యమైనవి వ్యుత్పత్తి అయినవి. అట్టి వాటిలో 'ఉచ్చైఃశ్రవసము' అను దివ్యాశ్వమున్నది. అది నేనే. దానితోనే జనించిన '**ఐరావతము**' అను గజేంద్రము కలదు. గజేంద్రులలో ఆ ఐరావతమును నేనే. నరులలో నన్ను నృపాలుని (రాజు) గా తెలుసుకొనుము.

64

२४. श्लो II

आयुधानामहं वज्रं धेनूनामस्मि कामधुक् ।
प्रजनश्चास्मि कन्दर्पः सर्पाणामस्मि वासुकिः ।२८।

(10-28)

Arjuna! Among the weapons I am the Thunder bolt, famous as Indra's weapon, "Vajra". Among the heavenly cows I am famous as "Kamadhenu". I am sexual desire of people that helps procreation according to "Dharma". Among the serpents I am "Vasuki".

24. శ్లో॥

ఆయుధానామహం వజ్రం
ధేనూనామస్మి కామధుక్ ।
ప్రజనశ్చాస్మి కందర్పః
సర్పాణామస్మి వాసుకిః ॥

(10-28)

తా॥ ఓ అర్జునా! ఆయుధములయందు నేను వజ్రాయుధమునై ఇంద్రుని వద్దనున్నాను. అట్లే పాడియావుల యందు నేను కామధేనువును. శాస్త్రసమ్మతమైన రీతిలో సంతానోత్పత్తికి కారణమైన మన్మధుడను నేనే. సర్పములలో నేను వాసుకిని.

२५. श्लो II

अनन्तश्चास्मि नागानां वरुणो यादसामहम् ।
पितृणामर्यमा चास्मि यमः संयमतामहम् ।

(10-29)

Oh Arjuna! among the "Naga" race in serpents I am their God "Ananta" (Adi sesha). I am none other than "Varuna" the master of all Aquatics. Among the manes, the gods of "Pitrus", I am known as "Aryama". Among honest rulers I am "Yama", the God of Justice.

25. శ్లో॥

అనన్తశ్చాస్మి నాగానాం
వరుణో యాదసామహమ్ ।
పితౄణామర్యమా చాస్మి
యమః సంయమతామహమ్ ॥

(10-29)

తా॥ ఓ అర్జునా! నాగులలో ఆదిశేషుడను (అనంతుడు) నేనే. జలచరములకు అధిపతియైన వరుణడను నేనే. పిత్రు దేవతలలో నేను వారి ప్రభువైన ఆర్యముడను. శాసించు వారిలో నేను యమధర్మరాజును.

२६. श्लो॥

प्रह्लादश्चास्मि दैत्यानां कालः कलयतामहम्।
मृगाणां च मृगेन्द्रोऽहं वैनतेयश्च पक्षिणाम्।

(10-30)

Arjuna! I am "Prahlaada" in the race of Daityas. Among those who maintain a strict account, I am known as Time. Among the quadrupeds (who walk on Four legs) I am the Lion. Among Birds I am "Garuda" an offspring of "Vinata".

26. శ్లో॥

ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం
కాలః కలయతామహమ్ ।
మృగాణాం చ మృగేంద్రోఽహం
వైనతేయశ్చ పక్షిణామ్ ॥

(10–30)

తా॥ ఓ పార్థా! దైత్యులలో నేను ప్రహ్లాదుడను. గణించు వాటిలో నేను కాలమును. మృగములలో నేను మృగరాజు అయిన సింహమును. పక్షులలో వాటి అధిపతి మరియు వినత పుత్రుడైన గరుత్మంతుడను నేనే.

२७. श्लो॥

पवनः पवतामस्मि रामः शस्त्रभृतामहम्।
झषाणां मकरश्चास्मि स्रोतसामस्मि जाह्नवी।

(10-31)

Arjuna! Among the purifiers, I am wind. I am known as Ramachandra, son of Dasaratha, among warriors. Among fishes, I am the "Shark". Know Me as "Ganga" (River Ganges), among streams.

27. శ్లో॥

పవనః పవతామస్మి
రామశ్శస్త్రభృతామహమ్ ।
ఝషాణాం మకరశ్చాస్మి
స్రోతసామస్మి జాహ్నవీ ॥

(10–31)

తా॥ ఓ అర్జునా! పవిత్రము జేయువానిలో నేను మారుతమును. శస్త్రధారులలో నేను రామచంద్రుడను. ఝషము (పెద్దచేప) లలో నేను మకరమును. నదులలో నేను పవిత్రమైన 'గంగ'ను.

२८. श्लो ॥

सर्गाणामादिरन्तश्च मध्यं चैवाहमर्जुन ।
अध्यात्मविद्या विद्यानां वादः प्रवदतामहम् ।३२।

(10-32)

Arjuna! I am the beginning, the middle and the end of all creation. I am the knowledge of soul (Atma) among knowledges. I am correct reasoning among the disputants.

28. శ్లో॥

సర్గాణామాదిరన్తశ్చ
మధ్యం చైవాహమర్జున ।
అధ్యాత్మవిద్యా విద్యానాం
వాదః ప్రవదతామహమ్॥

(10-32)

తా॥ ఓ అర్జునా! ఈ సృష్టికంతటికీ ఆది, అంతమూ, మరియు మధ్యము కూడ నేనే. విద్యలలో బ్రహ్మము నెరింగించు అధ్యాత్మవిద్యను నేనే. వాదోపవాదములలో తత్త్వనిర్ణయమునకై చేయు వాదమును నేనే.

२९. श्लो ॥

अक्षराणामकारोऽस्मि द्वन्द्वः सामासिकस्य च ।
अहमेवाक्षयः कालो धाताहं विश्वतोमुखः ।३

(10-33)

Arjuna! Various sounds represent various letters. Out of those letters, I am the first syllable "**अ**" of the alphabets. There are different kinds of "Compounds of Words" in grammer. Out of them I am known as "Dwandwa (copulative compound). I am none other than the "Endless Time God" (Akshaya Kala). I am the sustainer of all. I have faces on all sides.

29. శ్లో॥

అక్షరాణామకారో2స్మి
ద్వంద్వస్సామాసికస్య చ ।
అహమేవాక్షయః కాలో
ధాతాహం విశ్వతోముఖః ॥

(10-33)

తా॥ ఓ పార్థా! అక్షరములలో 'అ' కారమును నేనే. సమాసములయందు నేను ద్వంద్వ సమాసమును. అక్షయమైన కాలము (అనగా మహాకాలము) నేనే. సర్వతోముఖుడనై విరాట్ పురుషునిగా సమస్తమును ధరించి పోషించుచున్నవాడను నేనే.

30. श्लो ॥

मृत्युः सर्वहरश्चाहमुद्भवश्च भविष्यताम् ।
कीर्तिः श्रीर्वाक्च नारीणां स्मृतिर्मेधा धृतिः क्षमा ।३४।

(10-34)

Arjuna! I am in the form of "Death" that annihilates everybody. I am the origin of every one. I am in the form of "Keerti" (Glory), "Sree" (Prosperity), "Vaak" (Speech), "Smruti" (Memory), "Medha" (Intelligence), "Dhruti" (Courage), "Kshama" (Forgiving Nature) in the feminine devatas.

30. శ్లో॥

మృత్యుస్సర్వహరశ్చాహమ్
ఉద్భవశ్చ భవిష్యతామ్ ।
కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం
స్మృతిర్మేధా ధృతిః క్షమా ॥

(10–34)

తా॥ ఓ అర్జునా! అన్ని ప్రాణులను హరించు మృత్యువును నేనే. వాటి ఉత్పత్తి హేతువును కూడ నేనే. స్త్రీ దేవతలలో కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధ, ధృతి, క్షమ అనబడు రూపములన్నీ నేనే సుమా!

31. श्लो ॥

बृहत्साम तथा साम्नां गायत्री छन्दसामहम् ।
मासानां मार्गशीर्षोऽहमृतूनां कुसुमाकरः ।

(10-35)

Arjuna! Among the "Srutis" that can be "Sung" I am known as "Bruhatsaama". Among the Vedic meters (chandas), I am "Gayatri". Among the twelve months of the year I am "Margaseersha" (Period between November and December months) Among six seasons that appear in the country in the course of the year, I am the "spring" season.

31. శ్లో॥

బృహత్సామ తథా సామ్నాం
గాయత్రీ ఛన్దసామహమ్ ।
మాసానాం మార్గశీర్షో2హమ్
ఋతూనాం కుసుమాకరః ॥

(10–35)

తా॥ ఓ అర్జునా! గానము చేయుటకు వీలైన శ్రుతులలో నేను 'బృహత్సామ వేదమును'. ఛందస్సులలో గాయత్రీ ఛందస్సును నేనే. మాసములలో నేను మార్గశీర్షమును. ఋతువులలో వసంత ఋతువును నేనే.

३२. श्लो॥

द्यूतं छलयतामस्मि तेजस्तेजस्विनामहम्।
जयोऽस्मि व्यवसायोऽस्मि सत्त्वं सत्त्ववतामहम्।

(10-36)

Arjuna! Among the deceitful practices, know me as "Gambling". I am the "Glory" of glorious people, and "Victory" of the victorious. I am the "Resolve" of the Resolute and Goodness of the good.

32.శ్లో॥

ద్యూతం ఛలయతామస్మి
తేజస్తేజస్వినామహమ్।
జయోఽస్మి వ్యవసాయోఽస్మి
సత్త్వం సత్త్వవతామహమ్ ॥

(10-36)

తా॥ ఓ పార్థా! వంచనలలో నేను జూదమును, తేజశ్శాలురులలో తేజమును నేనే. విజేతలలో విజయమును నేనే. అట్లే నిశ్చయాత్మకులలో నిశ్చయమును నేనే. సాత్త్విక పురుషులలో సాత్త్వికతను నేనే సుమా!

३३. श्लो॥

वृष्णीनां वासुदेवोऽस्मि पाण्डवानां धनंजयः।
मुनीनामप्यहं व्यासः कवीनामुशना कविः।

(10-37)

Arjuna! In the clan of "Vrishnis", I am "Vaasudeva". Among Pandavas I am none other than "You" famous as "Dhananjaya". Among sages, I am "Vyasa". I am "Sukracharya" among the Men of wisdom.

33.శ్లో॥

వృష్ణీనాం వాసుదేవోఽస్మి
పాండవానాం ధనంజయః।
మునీనామప్యహం వ్యాసః
కవీనాముశనా కవిః ॥

(10-37)

తా॥ ఓ అర్జునా! వృష్ణి వంశస్థులలో నేను వాసుదేవుడను. పాండవులలో ధనంజయుడవైన నీవే నేను. మునులలో వేదవ్యాసుడను నేనే. కవులలో నేను అసురుల గురువైన శుక్రాచార్యుడను.

३४. श्लो ॥

दण्डो दमयतामस्मि नीतिरस्मि जिगीषताम् ।
मौनं चैवास्मि गुह्यानां ज्ञानं ज्ञानवतामहम् ॥

(10-38)

Arjuna! Among the "punishers" who give punishment, I am in the form of their power. In the conquerers I am their "Rightousness". Of the things to be kept "Secret", I am custodiun in the form of "Reticense". I am the wisdom in wise people.

34. శ్లో॥

దణ్డో దమయతామస్మి
నీతిరస్మి జిగీషతామ్ ।
మౌనం చైవాస్మి గుహ్యానాం
జ్ఞానం జ్ఞానవతామహమ్॥

(10-38)

తా॥ ఓ అర్జునా! శిక్షించువారిలో నేను దండమును, అనగా దండించు శక్తిని. జయవాంఛగల వారిలో నీతిని నేనే. గోప్యమైన విషయములను రక్షించు మౌనమును నేనే. అట్లే నేనే తత్త్వజ్ఞానుల యొక్క తత్త్వజ్ఞానమును.

३५. श्लो ॥

यच्चापि सर्वभूतानां बीजं तदहमर्जुन ।
न तदस्ति विना यत्स्यान्मया भूतं चराचरम् ।

(10-39)

Arjuna! For all the beings in this universe, the "seed" is only Myself. This is because of the fact that there is no creature (moving or unmoving) which can exist without Me.

35. శ్లో॥

యచ్చాపి సర్వభూతానాం
బీజం తదహమర్జున ।
న తదస్తి వినా యత్స్యాత్
మయా భూతం చరాచరమ్ ॥

(10-39)

తా॥ ఓ అర్జునా! సర్వప్రాణుల పుట్టుకకు కారణభూతమైన బీజమును నేనే. ఎందుచేతనంటే నేను లేని చరాచర ప్రాణి ఏదియునూ సృష్టిలో లేదు.

३६. श्लो ॥

वायुर्यमोऽग्निर्वरुणः शशाङ्कः
प्रजापतिस्त्वं प्रपितामहश्च ।
नमो नमस्तेऽस्तु सहस्रकृत्वः
पुनश्च भूयोऽपि नमो नमस्ते ।।

(11-39)

Arjuna pleads, Oh Bhagavan! You are Vayu (the God of wind) "Yama" the God of Death, Agni (the God of Fire), "Varuna" the "God of water", "Sasanka" the moon-God, "Brahma" the God of creation, and also "Prapitamaha" the father of God Brahma himself. Hail, hail to you one thousand tunes. Salutations and repeated salutations, to you.

36. శ్లో॥

వాయుర్యమో2గ్నిర్వరుణః శశాంకః
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।
నమో నమస్తే2స్తు సహస్రకృత్వః
పునశ్చ భూయో2పి నమో నమస్తే ॥

(11-39)

తా॥ అర్జునుడిలా అంటున్నాడు.
నీవే వాయుదేవుడవు, యముడవు, అగ్నివి, వరుణ దేవుడవు, చంద్రుడవు, ప్రజాపతివైన బ్రహ్మవు. ఆ బ్రహ్మకే జనకుడవైన శ్రీమహావిష్ణువు కూడా. నీకు వేలకొలది నమస్కారములు, మఱల మఱల నమస్కారములు. ఇంకనూ నమస్కారములు చేయుచున్నాను.

३७. श्लो ॥

नमः पुरस्तादथ पृष्ठतस्ते
नमोऽस्तु ते सर्वत एव सर्व ।
अनन्तवीर्यामितविक्रमस्त्वं
सर्वं समाप्नोषि ततोऽसि सर्वः ।

(11-40)

Arjuna Pleads, Oh Bhagavan! Oh Lord of infinite power! My saluations to you right before you and even behind you. Oh Viswaatma! (The Soul of all) my obeisence to you, from all sides. Indeed, you who possess infinite might and valour pervade all. Therefore My Lord! you are everything. I, now, knew that "Vaasudevah Sarvam"

37. శ్లో॥

నమః పురస్తాదథ పృష్ఠతస్తే
నమో2స్తు తే సర్వత ఏవ సర్వ ।
అనన్తవీర్యామితవిక్రమస్త్వం
సర్వం సమాప్నోషి తతో2సి సర్వః ॥

(11-40)

తా॥ అర్జునుడింకా ఇలా అంటున్నాడు.
అనంతమైన సామర్థ్యముగల ఓ ప్రభూ! నీకు ఎదురుగా ఉండియూ, వెనుకనుండియు నమస్కరించుచున్నాను. ఓ సర్వాత్మా! నీకు అన్నివైపులనుండియు నమస్కారములు. ఏలననగా అనంత పరాక్రమశాలివైన నీవు జగత్తంతటనూ వ్యాపించి యున్నావు. అన్ని రూపములు నీవియే ప్రభూ!

वासुदः सर्वम
VASUDEVAH SARVAM
SRIMADBHAGAVATAM

१. श्लो ॥

अहमेवासमेवाग्रे नान्यद् यत् सदसत् परम् ।
पश्चादहं यदेतच्च योऽवशिष्येत सोऽस्म्यहम् ॥

(2-9-32)

(Bhagavan said thus to Brahma. This is the first of "Chatusloki Bhagavatam)

Only I was the beginning of this creation. Except Me there is no "Micro object" or "Macro Object" or ignorance responsible for their being. I was there prior to this creation. Every visible shape is Myself. Anything remaining, after pralaya this creation is also Myself.

వాసుదేవః సర్వమ్
శ్రీమద్భాగవతమ్

శ్లో॥ అహమేవాసమేవాగ్రే నాన్యద్యత్ సదసత్పరమ్।
1 పశ్చాదహం యదేతచ్చ యో2వశిష్యేతసో2స్మ్యహమ్॥

"చతుఃశ్లోకి భాగవతము" లో ఇది మొదటి శ్లోకము

తా॥ ఈ సృష్టి ఆరంభమున నేను మాత్రమే ఉన్నవాడను. నేను గాక నన్నుమించు అతి సూక్ష్మమైనది గాని, అతి స్థూలమైనది గాని, అవి ఉండుటకు కారణభూతమైన అజ్ఞానము గానీ నిలిచి యుండలేదు. ఈసృష్టికి పూర్వము కూడా నేనుంటిని. గోచరమగు ఏ ఆకారమైనా నేనే. దీని తర్వాత మిగిలియుండునదేదైనా కూడా నేనే.

२,3. श्लो ॥

सर्वाणि मद्धिष्ण्यतया भवद्भि-
श्चराणि भूतानि सुता ध्रुवाणि ।
सम्भावितव्यानि पदे पदे वो
विविक्तदृग्भिस्तदुहार्हणं मे ॥ २६
मनोवचोदृक्करणेहितस्य
साक्षात्कृतं मे परिबर्हणं हि ।
विना पुमान् येन महाविमोहात्
कृतान्तपाशान्न विमोक्तुमीशेत् ॥ २७

(5-5-26, 27)

All the moving and non-moving beings in this creation are the body of "Paramatma" (God) only. Those who think like that with very pure intellect, and if they serve those beings, that "service" is my real worship.

With mind, speach, eyes and acts of other organs if My worship is done by serving them, it will give correct and direct result. If one does not do this, he can never escape from "Kalapaasam" fetters of time of this unsurmountable"Moha".

(Vrushabhadeva who is the incornation of God taught this Jnana to his sons in presence of all great sages collected before him to know Brahma Jnana)

2. శ్లో॥

సర్వాణి మద్ధిష్ణ్యతయా భవద్భిః
చరాణి భూతాని సుతాధృవాణి।
సంభావితవ్యాని పదే పదే వో
వివక్త దృగ్భిస్తదుహార్హణంమే॥

(5-5-26)

3. శ్లో॥

మనోవచో దృక్కరణేహితస్య
సాక్షాత్కృతం మే పరిబర్హణం హి
వినా పుమాన్ యేన మహావిమోహాత్
కృతాంతపాశాన్నవిమోక్తుమీశేత్

(5-5-27)

తా॥ ఈజగత్తులోని చరాచర ప్రాణులన్నీకూడా నా (భగవంతుని యొక్క) శరీరముగానే భావించి పరిశుద్ధమైన బుద్ధితో వాటి సేవ చేయుటయే

నా (భగవంతుని) నిజమైన పూజ. మనస్సుచేత, మాటల చేత, చూపులచేత అన్యేంద్రియముల చేష్టలచేత వానిని ఇట్లు పూజించుటయే సాక్షాత్ ఫలము నొసంగునది. ఇట్లు చేయకుండినచో మహామోహమయ కాలపాశమునుండి విముక్తి పొందుట అసాధ్యము.

(భగవంతుని అవతారమైన వృషభ దేవుడు బ్రహ్మజ్ఞానులైన మునుల సమక్షమున తన పుత్రులకు చేసిన జ్ఞానబోధ).

४. श्लो॥

नमो महद्भ्योऽस्तु नमः शिशुभ्यो
नमो युवभ्यो नम आ वटुभ्यः ।
ये ब्राह्मणा गामवधूतलिङ्गा-
श्चरन्ति तेभ्यः शिवमस्तु राज्ञाम् ॥

(5-13-23)

I bow to "Brahma Jnanis" even if they are very old aged, or kids or youngsters or "playful children". I bow to "Avadhootas" who can be identified very easily, even if they are rich arrogantly kings. Doing such act always pays good dividends and brings good luck.

(The king of Sindh by name "Rahoogana" recognises "Jadabharata" as a great avadhoota, the "Jnana" personified. With the vision of Jnana he speaks like thus).

4. శ్లో॥

నమో మహద్భ్యో2స్తు నమః శిశుభ్యో
నమోయువభ్యో నమ ఆ వటుభ్యః
యేబ్రాహ్మణాగామవధూత లింగాః
చరంతితేభ్యః శివమస్తు రాజ్ఞామ్

తా॥ బ్రహ్మ జ్ఞానులైన వయోవృద్ధులకు, శిశువులకు, యువకులకు, క్రీడాసక్తులైన బాలకులకు, అన్యులు ఎరుగలేని బ్రహ్మస్వరూపులైన అవధూతలకు ఐశ్వర్యమదోన్మత్తులైనా రాజులకు సైతము నమస్కరించుట కళ్యాణ ప్రదము.

(జడభరతుడు అవధూత అని గుర్తించగానే సింధురాజు రహూగణుడు జ్ఞానోదయం పొంది నుడివిన పలుకులు....)

5. శ్లో॥

त्वं वायुरग्निरवनिर्वियदम्बुमात्राः
प्राणेन्द्रियाणि हृदयं चिदनुग्रहश्च ।
सर्वं त्वमेव सगुणो विगुणश्च भूमन्
नान्यत् त्वदस्त्यपि मनोवचसा निरुक्तम् **(7-9-48)**

("PRAHLADA" is praising lord Narasimha in this way)

"Five" basic elements (Earth, Water, Fire, Air and Ether), "Five" senses (Hearing, Taste, Vision, Smell and Touch); "Five" denominations of "Prana" famously known as "Pancha Pranas"; Ten organs (karmendriyas and Jnanendriyas) like hands, legs, mouth etc; mind; reasoning; ego; complete universe; The qualities of Saguna and Nirguna; are all nothing but "you" the Paramatma. Whatever that is proved by "Mind" (Manas) and "Speach" is also "You", the Paramatma and nothing but, that.

5. శ్లో॥

త్వం వాయురగ్నిరవనిర్వి యదంబు మాత్రాః
ప్రాణేంద్రియాణి హృదయం చిదనుగ్రహశ్చ।
సర్వం త్వమేవ సగుణో విగుణశ్చభూమన్
నాన్యత్ త్వదస్త్యపి మనోవచసా నిరుక్తమ్॥

(7-9-48)

తా॥ పంచభూతములు, పంచతన్మాత్రలు, పంచ ప్రాణములు, దశేంద్రియములు, మనస్సు, చిత్తము, అహంకారము, సంపూర్ణజగత్తు, సగుణ, నిర్గుణ తత్త్వములు, మొదలైనవి అన్నియునూ పరమాత్మవైన నీవే. మనస్సూ వాక్కూ ద్వారా నిరూపింపబడినవన్నియూ పరమాత్మనైన నీకంటే అన్యము కాదు.

(ప్రహ్లాదుడు నృసింహస్వామిని స్తుతిస్తూ పలికిన పలుకులు)

६. श्लो ॥

नष्टे लोके द्विपरार्धावसाने
महाभूतेष्वादिभूतं गतेषु ।
व्यक्तेऽव्यक्तं कालवेगेन याते
भवानेकः शिष्यते शेषसंज्ञः ॥

(10-3-25)

(At the time of Sri Krishna's birth, Devaki Devi prays him who appeares before her as Vishnu) In Almighty God's creation, all the Universe did originate from Him. Once lord Brahma's life-period is over because of the influence of "Kalachakra" (Time Cycle), Five basic elements (Pancha Bhootas) disappear in "Ahankara" (Sense of Mine). Ahankara then disappears into "Mahat Tattwa" finally it disappears into "Prakriti" (Nature). The nature disappears into the Almighty. Then, "only You" (Parama Purusha) will remain.
In this way Vaasudeva is sarvam (every thing)

6. శ్లో॥

నష్టేలోకే ద్విపరార్ధావసానే
మహాభూతే ష్వాది భూతం గతేషు।
వ్యక్తే2వ్యక్తం కాలవేగేన యాతే
భవానేకః శిష్యతే శేషసంజ్ఞః॥

(10-3-25)

తా॥ భగవానుని సృష్టిలోని లోకమందలి సర్వమూ ఆయననుంచే ఉద్భవించినవి. బ్రహ్మదేవుని ఆయువు నిండగానే కాలచక్ర ప్రభావముచేత, పంచభూతములు అహంకారములోను, అహంకారము మహత్తత్వములోను, మహత్తత్వము ప్రకృతిలోను, ప్రకృతి నీలోను లీనమైపోగా పరమాత్మవైన నీవు మాత్రమే మిగిలియుందువు. ఈ విధముగా సర్వమూ పరమాత్మయే అగును.

(శ్రీకృష్ణజనన సమయమున దేవకీ దేవి చేసిన పరమాత్మ స్తుతి)

७. श्लो ॥

दृष्टं श्रुतं भूतभवद् भविष्यत्
स्थास्नुश्चरिष्णुर्महदल्पकं च ।
विनाच्युताद् वस्तु तरां न वाच्यं
स एव सर्वं परमार्थभूतः १ ।

(10-46-43)

Things belonging to the Past Present and Future, whether they are movable or immovable, whether they are superior or inferior, they are all the Almighty, Lord Sri Krishna only. Any thing we either heard or seen about those things is also that "Paramatma". There is nothing different or other than "Vaasudeva". He is the Universal Truth. Uddhava, Sri Krishna's close associate comes to Yasoda and Nanda Gopa, and explains to them that Krishna is Paramatma Himself.

7. శ్లో॥

దృష్టం శ్రుతం భూతభవద్భవిష్యత్
స్థాశ్నుశ్చరిష్ణుర్మహదల్పకం చ।
వినాచ్యుతాద్వస్తు తరాం న వాచ్యం
స ఏవ సర్వం పరమార్ధభూతః॥

(10–46–43)

తా॥ భూత భవిష్యద్వర్తమాన కాలములకు చెందిన స్థావర జంగమములు, గొప్పవైనా లేక అల్పమైన వస్తువులు అయినా, వాటిగురించి మనము విన్నవి, కన్నవి అన్నియునూ శ్రీకృష్ణునికంటే భిన్నమైనవి కావు. శ్రీకృష్ణుని కంటే అన్యమైనదేదీ లేదు. శ్రీకృష్ణుడే పరమార్ధ సత్యము.
(శ్రీకృష్ణుడు పంపగా 'వ్రజ' ప్రదేశమునకు వచ్చిన ఉద్ధవుడు యశోదా నందగోపులకు శ్రీకృష్ణుని పరమాత్మ తత్త్వమును తెలుపుచూ పలికిన విధము)

८. श्लो ॥

खं वायुमग्निं सलिलं महीं च
ज्योतींषि सत्त्वानि दिशो द्रुमादीन् ।
सरित्समुद्रांश्च हरेः शरीरं
यत् किञ्च भूतं प्रणमेदनन्य । ४१

(11-2-41)

Sky, Air, Fire, Water, Earth, Planets, Stars, Prana (Life), Sides like East, West, North, South etc., Trees, Tree products and Rivers are all nothing but the "Body" of the Almighty God. In all these forms the Lord Himself is existing and showing Himself. The person who understands this concept knows that all the beings in front of him with or without life are nothing other than "Vaasudeva" and with this feeling he bows to all of them.
(A noble sage called "Kavi" comes to king of "Videha" by name "Nimi" and explains the nature of "Paramatma" (The God Almighty).

8. శ్లో॥

ఖం వాయుమగ్నిం సలిలం మహీంచ
జ్యోతీంషి సత్త్వాని దిశోద్రుమాదీన్
సరిత్సముద్రాంశ్చ హరేః శరీరం
యత్ కించ భూతంప్రణమేద నన్యః॥

(11–2–41)

తా॥ ఈ ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృధ్వి, గ్రహ నక్షత్రములు ప్రాణము, దిశలు, వృక్షములు, వనస్పతులు, నదులు అన్నియూ భగవానుని శరీరమే. అన్నిరూపములలో స్వయముగా భగవానుడు ప్రకటమై యుంటాడు. ఈవిధముగా తెలుసుకున్నవాడు తన ఎదురుగా ఉన్నప్రాణులూ, ప్రాణములేని వస్తువులన్నియు భగవానుని కన్న వేరు కావనే భావముతో వాటికి నమస్కరిస్తాడు.
('కవి' అను యోగీశ్వరుడు విదేహరాజు 'నిమి' కి చెప్పిన పరమాత్మ తత్త్వం.)

९. श्लो॥

सर्वभूतेषु यः पश्येद् भगवद्भावमात्मनः ।
भूतानि भगवत्यात्मन्येष भागवतोत्तमः ॥ ४५

(11-2-45)

He who can visualize the God Almighty as "Atmaswaroopa" and experiences Him in all the living beings, in all material things without bothering about their greatness or meanness, is noble and real "Bhagavat bhakta". He only can know and have the Paramatma's vision. He is the favourite choise of the Lord Almighty.

(A great sage called "Hari" comes to king of "Videha" named "NIMI" and explains the phylosophy (Tattava) of Paramatma.)

9. శ్లో॥

సర్వభూతేషు యః పశ్యేద్భగవద్భావమాత్మనః
భూతాని భగవత్యాత్మన్యేష భాగవతోత్తమః॥

(11-2-45)

తా॥ ఎవడైతే సమస్త ప్రాణులలోను, పదార్ధములలోను, న్యూనాధిక్యతలను పాటించక ఆత్మ స్వరూపుడైన భగవానుని అనుభవపూర్వకముగా తెలుసుకొని దర్శించగలుగుతాడో, అతడు ఉత్తమ భాగవతుడు. అతడు భగవానునికి పరమ ప్రీతిపాత్రుడై యుంటాడు.

(ఇట్లు 'హరి' అను యోగీశ్వరుడు విదేహరాజు 'నిమి'కి బోధించెను).

१०. श्लो॥

मनसा वचसा दृष्ट्या गृह्यतेऽन्यैरपीन्द्रियैः ।
अहमेव न मत्तोऽन्यदिति बुध्यध्वमञ्जसा ॥ २४

(11-13-24)

Whatever a man conceives by Mind or Speech or Vision or other origans, all "that" is Myself, indeed. There is nothing different from Me. You people can understand this only by "Tattva" Analysis. So, know Me in that way "Vaasudeva" is "Sarvam" (everything).

(The "Lord" Almighty, appears as "HAMSA" (Swan) before the Four great sages called Sanaka, Sanandana, Sanatkumara and gave this superior knowledge (Gnana bodha).

10. శ్లో॥

మనసావచసా దృష్ట్యా గృహ్యతే2న్యైరపీంద్రియైః।
అహమేవ న మత్తో2న్యదితి బుధ్యధ్వమంజసా॥

(11-13-24)

తా॥ మనస్సుచేత, వాక్కుచేత, దృష్టిచేత, అన్యేంద్రియములచేత మనుష్యుడు దేనిని గ్రహించునో అదంతయూ నేనే సుమా! నాకంటే వేరుగా అన్యమేమియునూ లేదు. ఇది మీరు తత్త్వ విచారము ద్వారా తెలుసుకొనుడు. ఈవిధముగా సర్వమూ వాసుదేవుడే అని చెప్పబడినది.

(ఇట్లు భగవంతుడు 'హంస' రూపమున వచ్చి సనక సనందనాదులకు ఉపదేశము చేసెను)

११. श्लो॥

मामेव सर्वभूतेषु बहिरन्तरपावृतम् ।
ईक्षेतात्मनि चात्मानं यथा खममलाशयः ॥

(11-29-12)

The Ether (Sky) is spread in all the things both in and out. Similarly "Vaasudeva" (The God Almighty) is present in all the things spreading both inside and outside. But people with pure and untainted conciousness only can visualise "Paramatma" like wise.

("Sri Krishna' taught like this to "Uddhava")

11. శ్లో॥

మామేవ సర్వభూతేషు బహిరంత రపావృతమ్
ఈక్షేతాత్మని చాత్మానం యథాఖమమలాశయః

(11-29-12)

తా॥ ‘ఆకాశము’ అన్నిటియందు లోపల బయట వ్యాపించి ఉన్నట్లు భగవానుడు అన్నిటిలోపల బయట విస్తృతముగా వ్యాపించి యున్నాడు. శుద్ధ అంతఃకరణ గల సాధకుడు తన హృదయంలో పరమాత్మను యీ విధముగా దర్శిస్తూ ఉంటాడు. **(ఇట్లు శ్రీకృష్ణుడు ఉద్ధవునకు బోధించెను).**

१२. श्लो॥ **(11-29-13&14)**

इति सर्वाणि भूतानि मद्भावेन महाद्युते ।
सभाजयन् मन्यमानो ज्ञानं केवलमाश्रितः ॥
ब्राह्मणे पुल्कसे स्तेने ब्रह्मण्येऽर्के स्फुलिङ्गके ।
अक्रूरे क्रूरके चैव समदृक् पण्डितो मतः ॥

In the following four "Slokas" Lord Sri Krishna explains to his friend "Uddhava" the result of understanding the concept that explains "Vaasudevah Sarvam"

Uddhava o! man of Pure heart!, he who understands that "Vaasudeva" is everything, can see in all beings and things only the Almighty. He knows that all their forms are actually God's forms. That is why he respects everyone as he respects the God. For him a Braahmin, an untouchable, a thief, a devotee, a kind hearted man, a cruel man, sun or fragments of fire are all equal and each is respected as he respects God himself. Such a person is a "Jnaani". This is the result of knowing "Vaasudevah Sarvam"

12. శ్లో॥

ఇతి సర్వాణి భూతాని మద్భావేన మహాద్యుతే।
సభాజయన్ మన్యమానోజ్ఞానంకేవలమాశ్రితః॥
బ్రాహ్మణే పుల్కసేనే బ్రహ్మణ్యే2ర్కే స్ఫులింగకే।
అక్రూరే క్రూరకేచైవ సమదృక్ పండితామతః॥

(11-29-13&14)

తా॥ నిర్మలమైన బుద్ధిగల ఉద్ధవా! వాసుదేవుడే సర్వం అనే జ్ఞానదృష్టితో, ఎవరైతే అన్ని ప్రాణులలోనూ, పదార్ధములలోనూ నన్నే దర్శిస్తూ ఉంటారో, వాటి రూపములన్నీ నావేనని వాటిని నన్ను గౌరవించినట్లే గౌరవిస్తూ ఉంటారో, బ్రాహ్మణులైనా చండాలురైనా, చోరులైనా, బ్రాహ్మణ భక్తులైనా దయార్ద్ర హృదయులైనా, క్రూరులైనా, సూర్యుడైనా, చిన్న చిన్న నిప్పురవ్వలైనా, ఉచ్ఛనీచ భేదభావములు లేక చూస్తుంటారో ఆయనే నిజమైన జ్ఞాని. ఇది “వాసుదేవః సర్వమ్” అని తెలిసినందువల్ల కలిగే ఫలితము.

१३. श्लो॥

नरेष्वभीक्ष्णं मद्भावं पुंसो भावयतोऽचिरात् ।
स्पर्धासूयातिरस्काराः साहङ्कारा वियन्ति हि ॥

(11-29-15)

In all the Men and Women, I (Paramatma) am existing always as "Antaryami". With this concept in mind, a devotee can get rid of the ideas of Revenge, Jealousy, hatred, repulsion, wickedness in his heart, that too very quickly.

This is the benefit of resolving to the idea, that "Vaasudeva" is everything.

13. శ్లో॥

నరేష్వభీక్ష్ణం మద్భావం పుంసోభావయతో2చిరాత్।
స్పర్ధాసూయా తిరస్కారాః సాహంకారా వియన్తిహి॥

(11-29-15)

తా॥ స్త్రీపురుషులందరిలోను నిరంతరము పరమాత్మనైన నేనే ఉన్నాను అనే భావన కలిగియుంటే, ఆ సాధకుని చిత్తములో స్పర్ధ, ఈర్ష్య, తిరస్కార, అహంకారాది దుష్టభావనలు అతి త్వరలో నశించిపోతాయి. వాసుదేవః సర్వమ్ అనే భావన కలవారికి ఇది దక్కునట్టి ఫలితము.

१४. श्लो॥

विसृज्य स्मयमानान् स्वान् दृशं व्रीडां च दैहिकीम् ।
प्रणमेद् दण्डवद् भूमावाश्वचाण्डालगोखरम् ॥

(11-29-16)

The "Bhakta" who understands the "Vasudevah Sarvam" concept, will not bother whether a particular person is good or bad (He does not look at the person with the concept of body or social status.

He does not feel "shy" to bow down with humility even to an untouchable, a cow, a dog and a donkey.

14. శ్లో॥

విసృజ్యస్మయామానాన్ స్వాన్ దృశం వ్రీడాంచదైహికమ్
ప్రణమేచదండవద్ భూమావాశ్వచాండాల గోఖరమ్॥

(11-29-16)

తా॥ వాసుదేవఃసర్వమ్, అని తెలిసినవాడు లోకదృష్టితో లజ్జను విడిచి, దేహదృష్టితో 'మంచివాడు' మరియు 'చెడ్డవాడు' అనే భేదమును పాటించడు. కుక్కకు, ఛండాలునకు, గోవునకు గాడిదకు మధ్య తారతమ్యము నెంచక, సాష్టాంగ నమస్కారము చేయును. అతడే నిజమైన జీవన్ముక్తుడు.